నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శనివారం 2 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 2, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 8



తల్లంపాడులోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లన్న పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్

# రేపే ఓట్ల లెక్కింపు

- ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీగా పెరిగిన పోలింగ్ శాతం
- ఖమ్మంలో 83.83 శాతం, భద్రాద్రిలో 80.20 శాతం నమోదు
- కట్టుదిట్టమైన భద్రత మధ్య కౌంటింగ్ కేంద్రాలకు తరలిన ఈవీఎంలు
- ఖమ్మంలో శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు
- పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీలో కౌంటింగ్
- కేంద్రాలను పరిశీలించిన రెండు జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం భారీగా పెరిగింది. ఖమ్మం జిల్లాలో 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల కన్నా పోలింగ్ శాతం పెరగ్గా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలింగ్ శాతం తగ్గింది. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎం బాక్సులను తరలించారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు సమీపంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఓట్లను లెక్కించనున్నారు. కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ కళాశాలకు చేరుకొని ఈవీఎంలను మూడంచెల వ్యవస్థ మధ్య భద్రపరచాలని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్‌లు పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి.. ఐదు నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియకు ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణకు 18 టీములను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది.

– ఖమ్మం, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

8వ పేజీలో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో కలెక్టర్ సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేస్తున్న సిబ్బంది



భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం వద్ద పత్తిలోడ్ చేస్తున్న కూలీలు

# జోరుగా దూదిపంట విక్రయాలు

వర్షాలు విస్తారంగా కురవడం.. వాతావరణం అనుకూలించడంతో జిల్లాలో పత్తి సాగు గణనీయంగా పెరిగింది. నాణ్యమైన పత్తి దిగుబడి చేతికొస్తుండడంతో మార్కెట్‌లో మంచి డిమాండ్ పలుకుతోంది. ఇప్పటికే 15 రోజుల నుంచి పత్తి రైతులు కూలీల ద్వారా పత్తిని తీయించి విక్రయిస్తున్నారు.

– భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ)

- సీసీఐ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించిన అధికారులు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు చోట్ల కేంద్రాలు
- 1,22,224 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా
- జిల్లాలో 2,00,525 ఎకరాల్లో పత్తి పంట సాగు

# ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

సత్తుపల్లి నియోజకవర్గంలో 87 శాతం పోలింగ్ నమోదైంది

అభిమానులు, కార్యకర్తలు బోగస్ ప్రచారాలను నమ్మవద్దు

బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య



8

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య



# వణికిస్తున్న చలి

- జిల్లాలో గణనీయంగా పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు
- ఉదయం 10 గంటలు దాటినా తగ్గని చలి తీవ్రత
- ఇళ్లనుంచి బయటికి రావాలంటే జంకుతున్న జనం
- అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు
- రాత్రి 7 గంటలకే దుకాణాలు మూసేస్తున్న చిరు వ్యాపారులు

